| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం | | | సంగీతం | : కె. రామాచారి |

# 108. భారతమాత

ప ॥ భారతమాతా వందనం – భాగ్యవిధాతా వందనం

నీదేలే ఈ నందనం – నీకే సిరి చందనం ॥ భారతమాత ॥

చ ॥1 పసిడి పంట పొలాలలో పచ్చని చీరను కట్టి

సందెవెలుగు కాంతులను సిందూరముగా పెట్టి

దూకే జలపాతాలను నీకు మువ్వగా కట్టి

స్వాగతమమ్మ అంటూ హారతులే పట్టి ॥ భారతమాత ॥

చ ॥2 నీ చల్లని చూపులు శాంతి సందేశాలు

నీ చిరుచిరు నవ్వులు పలికే నవరాగాలు

మమతే నింపునీ ఒడిని చేరుకుంటే అది చాలు

కోరమునిన్నేమీ తీర్చలేని వరాలు ॥ భారతమాత ॥